13వ పాఠం సెప్టెంబరు 19-25

# కృప ప్రేమ మరియు సహవాసము

సబ్బాతు మధ్యాహ్నము సెప్టెంబరు 19

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 2కొరింథీ 8:9; రోమా 16:20; 1యోహాను 4:8-11; 2కొరింథీ 13:11; ఫిలిప్పీ 2:1,2; గలతి 4:4-6.**

**కంఠతవచనం : "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక" (2కొరింథీ 13:14).**

కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక చివరలో పౌలు తన పత్రికలలో వ్రాసిన ప్రధాన విషయాలను మనసుకు హత్తుకునేటట్లు మరొకసారి ఉద్ఘాటించుచున్నాడు .ఆయన ఈ విషయాలను 5 ఆజ్ఞల రూపములో చెప్పుచున్నాడు. (2కొరింథీ 13:11).

**మొదటిది :** "సంతోషించుడి" ఇంతకు పూర్వము వ్రాసిన పత్రికల నుండి ఈ అంశమును సేకరించుడి.

**రెండవది :** ఏక భావముతో మాటలాడవలెను. ఈ భావమంతయు ఒకే మాటగా గ్రీకు భాష నుండి (కటర్టిజొ) అనే పదము నుండి తర్జుమా చేయబడినది. అదే మాట ఇక్కడ మరియు 1కొరింథీ 1:10లో కూడా కనిపిస్తున్నది.

**మూడవది :** ఒకరినొకరు ప్రోత్సహించుకొనుడి : 2కొరింథీ 1:3–7లోని విషయాన్ని తిరిగి గుర్తుచేస్తున్నాడు. పౌలు తన కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికను ఆరంభములో మరియు అంతమందును ప్రోత్సహించుకొనుడి అనే విషయాన్ని గుర్తు చేస్తున్నాడు. మనము ఇతరులను ప్రోత్సహించుటకు వీలుగా దేవుడు మనకు ప్రోత్సాహమును అనుగ్రహించుచున్నాడు (2కొరింథీ 1:4,6).

**నాల్గవది మరియు ఐదవది :** (2కొరింథీ 13:11) ఈ వాక్యములో ఐకమత్యముగా ఉండుడి అని పిలుపునిస్తున్నాడు. సంతోషము, పునరుద్దరణ, ప్రోత్సాహము, ఐక్యత మరియు సమాధానము. ఇవన్నియున్న చోట దేవుని సన్నిధి ఉండును. ప్రేమ మరియు సమాధానమునకు కర్తయగు దేవుడు (2కొరింథీ 13:1) మన త్రియేక దేవుడు మానవ హృదయములో పనిచేయుట వలన అది సాధ్యమగును (2కొరింథీ 13:14).

త్రియేక దేవుడు మన కొరకు పనిచేయుట ద్వారా కృప, ప్రేమ మరియు సహవాసము మన మధ్యన నిలుచును. ఈ మూడు క్రైస్తవ గుణములు దేవుని సన్నిధి మధ్యన ఉండులాగున ప్రోత్సహించి తగిన పరిస్థితులను కలుగజేయును.

–సెప్టెంబరు 26, సబ్బాతుదినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

ఆదివారం సెప్టెంబరు 20

## యేసు యొక్క కృప

కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక యొక్క ఆరంభములో ఉన్నట్లే దాని చివరలో కూడా యేసు యొక్క కృపను గూర్చి చెప్పడం వలన ఈ పత్రికలను చదివే వారికి మంచి ప్రేరేపణ కలుగుతుంది (2కొరింథి 1:2; 2కొరింథి 13:14). దేవుని కృపను గుర్తు చేస్తూ పౌలు ఈ పత్రికను ఆరంభించి మరియు దానితోనే ముగించబడెను. మనము ఈ త్రిమాసము యొక్క పాఠముల ఆరంభమును చూచినప్పుడు యేసును గూర్చి ఆలోచించుట, మాట్లాడటం మానలేము.

"మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురు గదా? ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను" (2కొరింథి 8:9).

యేసు యొక్క కృప ఎంతో ప్రశంసింపతగినది మరియు దానిని ఎవరూ వ్యతిరేకించలేనిది. యేసు పరలోకములో ఆయన యొక్క శాశ్వతమైన ఉనికిని మరియు సంపదను విడిచి పెట్టి మన కొరకు పేదవానిగా వచ్చెను. పురాతన గలిలయ ప్రాంతములోని దుమ్ము ధూళితో నిండిన వీధులలో ఆయన నడిచెను. "ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను" (ఫిలిప్పి 2:8). మనలను ధనికులుగా చేయుటకు అనగా పరలోకములో ఆయనతో కలిసి జీవించే అవకాశము కలుగు నిమిత్తము యేసు ఆవిధముగా చేసెను. పాపలోకము, మరణము మరియు శ్రమలను ఎదుర్కొనడము మాత్రమే తెలిసిన మనకు యేసు విడిచి పెట్టి వచ్చిన పరలోకపు ఆవరణములను గూర్చి తెలుసుకొనడం సాధ్యమయ్యే విషయం కాదు. ఆయన వచ్చి తన ప్రాణమును మన కొరకు అర్పించెను.

**రోమా 16:20, గలతీ 6:18; ఫిలిప్పి 4:23; 1థెస్సలో 5:28 చదువుడి. ఈ వాక్యములలో ఏ ప్రాముఖ్యమైన బోధను మీరు చూస్తున్నారు?**

పౌలు తన పత్రికలో యేసు యొక్క కృపను గూర్చి చాలా తరచుగా పేర్కొనుచున్నాడు. ఆయన పేర్కొనిన వాటిలో కొన్ని ముత్యముల వంటివి. "అయితే అపరాధము కలిగినట్టు కృపావరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధము వలన అనేకులు చనిపోయిన యెడల మరి ఎక్కువగా దేవుని కృపయు, యేసుక్రీస్తును ఒక మనుష్యుని కృప చేతనైన దానమును అనేకులకు విస్తరించెను" (రోమా 5:15).

ఎవరైతే ఎక్కువగా ఈ కృపను పొందుదురో వారు జీవముగల వారై యేసు ద్వారా బ్రతుకుదురు (రోమా 5:17). 2కొరింథిలో పౌలు చూపించినట్లు ఆరంభములోను, చివరలోను, యేసు యొక్క కృపను గూర్చి వ్రాసెను (రోమా 1:7; రోమా 16:20; 1కొరింథి

1:3; 1కొరింథి 16:23; గలతీ 1:3; గలతీ 6:18; ఫిలిప్పి 1:2; ఫిలిప్పి 4:23) ఈ అంశము పౌలు యొక్క తలంపులలోను ఇమిడిపోవడమే కాకుండా కొరింథీయుల మనస్సులలో కూడా నిండి ఉండాలని పౌలు ఆశించెను.

అన్ని క్రైస్తవ సంఘాలు ఆవిధంగా ఉండాలని పౌలు యొక్క ఆశ. ఎఫెసీయులకు ఏమి చెప్పెనో గమనించండి. "మన ప్రభువైన యేసుక్రీస్తును శాశ్వతమైన ప్రేమతో ప్రేమించు వారికందరికిని కృప కలుగునుగాక" (ఎఫెసీ 6:24). అంతకన్నా తక్కువ ప్రేమించమని పౌలు మనలను కోరునా? ఎన్నటికికాదు. ఎక్కువమంది ప్రజలకు యేసు యొక్క కృప చేరాలని కోరుచున్నాడు. (2కొరింథి 4:15) ఆయన సంతృప్తి చెందునట్లు ఇతరులు కూడా దేవుని కృపను పొందుకొని సంతృప్తి చెందవలెనని పౌలు యొక్క అభిలాష (2కొరింథి 12:9).

**నీ యెడల దేవుని కృపను గురించి ఆలోచించుము. నీవు మాట్లాడిన విషయాలు చేసిన పనులనుబట్టి నీవు దేనికి అర్హుడవు? ఏది ఏమైనా దేవుని కృప నీకు అనుగ్రహింపబడితే ఏమి చేస్తావు?**

**సోమవారం** **సెప్టెంబరు 21**

## దేవుని యొక్క ప్రేమ

"ప్రభువైన యేసుక్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికి తోడైయుండునుగాక" (2కొరింథి 13:14).

ఈ వాక్యముతో పౌలు కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికను ముగిస్తున్నాడు. ఈ క్రమములో అనగా కుమారుడు, తండ్రి, పరిశుద్ధాత్ముడు అనే త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులను పౌలు పేర్కొనెను. ఈ ముగ్గురి పనిని పరిశీలించుట ద్వారా దేవుడేమైయున్నాడు? ఆయన ఏమి చేసెను అనే విషయాలను అర్ధము చేసుకొనగలుగుదుము.

**యోహాను 3:16,17; రోమా 8:37-39 మరియు 1యోహాను 4:8-11 చదువుడి. దేవుని ప్రేమను గూర్చి ఈ వాక్యాలు మనకు ఏమి వివరించుచున్నవి?**

1యోహాను 4:8 ఈలాగు చెప్పుచున్నది. "దేవుడు ప్రేమైయున్నాడు" "ప్రేమ అనునది ఒక ప్రధానమైన గుణము. మన కొరకు మరణించుటకై దేవుడు తన ఏకైక కుమారుని అనుగ్రహించుట ద్వారా ప్రేమంటే ఏమిటో తెలుసుకొనగలుగుదుము" అని యోహాను నొక్కి పలుకుచున్నాడు (యోహాను 3:16) లోకమును రక్షించే సేవ నిమిత్తము దేవుడు యేసును ఈ లోకమునకు పంపెను (యోహాను 3:17). ఇది రక్షణ పథకములో ఒక భాగము (అపొ.కా. 3:20,21; 1యోహాను 4:10,14) దేవుడే ఆయనను పంపెను అని రుజువు చేయుటకు అనేకమారులు యేసు తండ్రిని సంప్రదించినట్లుగా సువార్తలలో వ్రాయబడెను (మత్తయి 10:40; మార్కు 9:37).

ఒక విశేషమైన రీతిలో పౌలు ఈవిధముగా చెప్పెను. “మన యెడల దేవునికున్న ప్రేమను ఈవిధముగా నిరూపించెను. మనము ఇంకను పాపులుగా ఉండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను” (రోమా 5:8) భర్త మరియు భార్య మధ్య ఉండే అనురాగమైన బాంధవ్యములో దేవుని ప్రేమను క్షణిక దృష్టితో చూడవచ్చును. అదే విధముగా తల్లిదండ్రులు మరియు వారి పిల్లల మధ్య హృదయపూర్వకమైన స్నేహ బాంధవ్యము మధ్య కూడా దేవుని ప్రేమను పోలిన ప్రేమను చూడవచ్చును. మనము దేవుని ప్రేమను ప్రకృతిలో కూడా చూడవచ్చును. ఈ విషయములో వైట్ ఇట్లా చెప్పెను “దేవుడు ప్రేమైయున్నాడని” ప్రతి తెరచుకొనే మొగ్గపై వ్రాసియున్నది. అందమైన పక్షులు గాలిలో ఎగురుతూ సంతోషకరమైన పాటలవలె అవి కూసే కూతలలో, గాలిని పరిమళముతో నింపే సున్నితమైన పువ్వుల మీద, అరణ్యములో గుబురుగా పచ్చని ఆకులతో పెరిగే చెట్ల మీద పచ్చనిగడ్డి మీద వ్రాసియున్నది. ఇవన్నియు సున్నితముగా సంరక్షించే పిల్లలను, సంతోషపెట్టుటకు తండ్రి చూపించే ప్రేమ వంటి దేవుని ప్రేమ వ్రాయబడియున్నది” ఎలెన్ జి వైట్, క్రీస్తు యొద్దకు మెట్లు పుట 10.

వీటన్నిటికి మించి మన పాపములనిమిత్తమై బలియాగముగా యేసును అనుగ్రహించుటలో ఎంతో నమ్మకమును కలిగించే రీతిలో దేవుడు తన ప్రేమను చూపించెను. యేసును పంపించి మన పాపక్షమాపణ నిమిత్తము ఆయన తన అమితమైన ప్రేమను చూపినట్లవుతుంది. అదే రీతిగా మనము కూడా మన సహోదరులనిమిత్తము మన ప్రాణములు పెట్టుబద్దులమై యున్నాము (1యోహాను 3:16).

కొరింథీయులు ఐకమత్యముతో జీవించాలని పౌలు కోరుకున్నాడు. అయితే ప్రేమ లేకుండా ఐకమత్యము సాధ్యముకాదు. అందువలననే ఆయన ఈ విధముగా బోధించెను. “ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును” (1కొరింథి 8:1). ప్రేమ లేని యెడల సమస్తము వ్యర్థము, శూన్యము (1కొరింథి 13:1–3) అందుచేత మనమేమి చేసినా ప్రేమతో చేయవలెను” (1కొరింథి16:14) మన ప్రేమ దేవుని ప్రేమ యొక్క పొడిగింపుగా ఉండాలి.

**యేసు గనుక పరిపూర్ణముగాను, శాశ్వతముగాను దేవుడు కాని యెడల సువార్తలో మనము ఏమి పోగొట్టుకుంటాము?**

**మంగళవారం** **సెప్టెంబరు 22**

## ప్రేమకు కర్తయగు దేవుడు

పురాతన విగ్రహారాధన ప్రపంచములో దేవుళ్ళు అనేవారు మనుష్యులను ప్రేమిస్తారు అని అంటే నమ్మేవారు కాదు. దానికి బదులు ఆ దేవుళ్ళు కల్మష హృదయములు కలిగి కోపముగా ఉండుటవలన వారిని మనుష్యులు శాంతింపచేయవలసి వచ్చెడిది. బైబిలులో చూస్తున్నట్లు ప్రేమకు కర్తయగు దేవుడు అనే భావము విచిత్రముగాను ఏదో క్రొత్తదనముగా ఉండెడిది. అటువంటి పరిస్థితులలో కొంత ఆశ్చర్యమును కలిగించేవిధముగా మన దేవుడు ‘ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు” అని పౌలు ప్రకటించెను (2కొరింథి 13:11).

**2కొరింథి 13:11 చదువుడి. ఇక్కడ పేర్కొనబడిన దానినుండి ఏవిధముగా నీవు నిరీక్షణను పొందగలవు? ఈ వాక్యము ఏమి బోధిస్తుందో నీ అనుభవములోనికి ఎట్లు తెచ్చుకొనగలవు?**

ప్రేమ సమాధానములకు కర్తయగు దేవుడు అనే ఈ పదజాలమును రెండు విధాలుగా భావమును చెప్పవచ్చును. ఒక విధముగా దేవుడు ప్రేమకు సమాధానమునకు మూలముగా చూడవచ్చును. వేరొక విధముగా ప్రేమ, సమాధానము అనునవి దేవుని స్వభావముగా కన్పిస్తున్నవి. ఈ రెండు వేర్వేరు అభిప్రాయముల మధ్య మనము ఏదో ఒక అభిప్రాయమును ఎన్నిక చేయనవసరములేదు. ఎందువలనంటే ప్రేమ మరియు సమాధానము అనునవి దేవుని యొక్క సహజ స్వభావములైయున్నవి. ఆయన మనకు ప్రేమను సమాధానమును అనుగ్రహించును.

వేరొకచోట పౌలు దేవుని గూర్చి ఈ విధముగా వివరించెను. "ఓర్పునకును ఆదరణకును కర్తయైన దేవుడు (రోమా 15:5) నిరీక్షణ కర్తయగు దేవుడు (రోమా 15:13) సమాధానకర్తయగు దేవుడు (రోమా 15:33; రోమా 16:20; 1కొరింథి 14:33; ఫిలిప్పి 4:9; 1థెస్స 5:23) కనికరము చూపు తండ్రి (2కొరింథి 1:3) సమస్తమైన ఆదరణ కలిగించు దేవుడు (2కొరింథి 1:3) ఈ దీవెనలన్నింటికి దేవుడు మూలం. వీటిని అపజయమెరుగని ప్రేమ కలిగిన దేవుడు మనకు అనుగ్రహించుచున్నాడు.

""సమాధానకర్తయగు దేవుడు" అనే పదజాలము బైబిలులో చాలా తరుచుగా వాడబడుచున్నది. అయితే "ప్రేమకు కర్తయగు దేవుడు" అని బైబిలులో ఈ ఒక్క చోటే కనిపించుచున్నది (2కొరింథి 13:11) అందుచేత మన ప్రతి స్పందన దీనికి తప్పనిసరిగా ఉండాలి.

అనేకమంది తర్జుమా కారులు ప్రేమకు కర్తయగు దేవుడు అని పౌలు పలికిన వాక్యములకు ముందు 2కొరింథి 13:14లో దేవుడు త్రిత్వముగా అని సంబోధించిన ముగ్గురు వ్యక్తులుగా వ్యవహరిస్తారు అని పౌలు వివరించెను. ఇక్కడ దేవుడు అని సంబోధించిన ముగ్గురిలో ఒకరిని గూర్చే పౌలు మాట్లాడుచున్నాడు. ఆయన అవగాహన ప్రకారము యేసును గూర్చి పరిశుద్ధాత్ముని గూర్చి వేరే పత్రికలలో పౌలు మాట్లాడెను. కాబట్టి పౌలు వాడిన పద జాలమును బట్టి ఒక దేవుని గురించి మాట్లాడినను అది క్రైస్తవ సంఘము ముగ్గురు ఒక దేవుడుగా వ్యవహరిస్తున్నారు అనే నమ్మకము కలిగియున్నారు. కాబట్టి దేవుడు ముగ్గురు రూపులో ఉన్నారనే మతతత్వ శాస్త్రము ప్రకారము "త్రిత్వము" అనే మాటను ఒక శతాబ్దము ముందునుండే ఉపయోగిస్తున్నారు. దానినే పౌలు కూడా అంగీకరించెను– టామ్‌రైట్ అందరి కొరకు పౌలు 2కొరింథీయులు (లండన్, సొసైటీ ఫర్ ప్రమోటింగ్, క్రిష్టియన్ లెడ్జి 2004) పుట 148.

**మనము ఒక్క దేవుడిని నమ్ముచున్నాము. ముగ్గురు వ్యక్తులు కలిసి శాశ్వతముగా బాంధవ్యములో సాగెదరు. త్రియేక దేవుడు ప్రేమించుకోవాలని ఆజ్ఞాపించుచున్నాడు. ముగ్గురు సభ్యులు ఎటువంటి ప్రేమను ప్రదర్శిస్తున్నారో ఆవిధంగా మనము ఒకరి యెడల ఒకరు అటువంటి ప్రేమను కలిగియుండాలి.**

బుధవారం　　　　　　　　　　　　　　　　　　　సెప్టెంబరు 23

## పరిశుద్ధాత్మ యొక్క సహవాసం

యేసు యొక్క కృప దేవుని ప్రేమను బయలుపర్చడమే కాకుండా ఆ ప్రేమ యొక్క ఫలితమును కొనసాగించుటకు పరిశుద్ధాత్మ యొక్క సహవాసమును తీసుకొని వచ్చును. అదే సమయములో సహవాసము యొక్క మూలము దేవుని ప్రేమలో ఉండును. ఎందువలనంటే ప్రేమలేకుండా సహవాసము ఉండదు. పౌలు ఈవిధంగా వ్రాస్తున్నాడు. "కావున క్రీస్తు నందు ఏ హెచ్చరికయైనను, ప్రేమ వలన ఆదరణయైనను, ఆత్మయందు ఏ సహవాసమైనను, ఏ దయారసమైనను, వాత్సల్యమైనను ఉన్నయెడల మీరు ఏకమనస్కులగునట్లుగా ఏక ప్రేమ కలిగి ఏక భావముగలవారుగా ఉండి, ఒక్క దానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి" (ఫిలిప్పి 2:1,2).

"పరిశుద్ధాత్మ కేవలం ఒక శక్తి లేక ప్రభావం మాత్రమే అని కొందరనుకుంటారు గాని అది నిజముకాదు. ఒక త్రిత్వమనే సూత్రములో ఒక శక్తిని పౌలు తండ్రిని కుమారుని ప్రక్కన ఎందుకు చేర్చుతాడు లేక పేర్కొంటాడు? అలా చేర్చడము వలన అర్ధముండదు. తండ్రిని కుమారుని వ్యక్తిగత బాంధవ్యములో ఉన్నట్లు చూపించెను (2కొరింథి 1:3; 2కొరింథి 11:31) ఈ ఇద్దరు వ్యక్తులతో పరిశుద్ధాత్మకు బాంధవ్యము ఉన్నట్లు చూపించుటద్వారా పరిశుద్ధాత్మ కూడా ఒక వ్యక్తి అనే తుది నిర్ణయానికి మనము నడిపింపబడుచున్నాము" (రోమా 8:15,16; యోహాను 14:16,17,26; యోహాను 15:26 కూడా చూడుడి).

"పరిశుద్ధాత్మ యొక్క సహవాసము (ఫిలిప్పీ 2:1) అనే పదజాలము రెండు విధాలుగా అర్ధము చేసుకొనవచ్చును. సవాహసము ఒకరితో ఒకరు కలిగియుండుటకు పరిశుద్ధాత్మే మంజూరు చేయుట వలన కలిగిన పని అని అర్ధము చేసుకొనవచ్చును. లేక పరిశుద్ధాత్మతోనే సహవాసము కలిగియుండుట అని కూడా అర్ధము చేసుకొనవచ్చును. అనేకమంది బైబిలు వ్యాఖ్యాన కర్తల వాదనల ప్రకారము పైన పేర్కొనబడిన ఈ అభిప్రాయాలు ప్రత్యేకించి అన్యోన్యముగా ఉన్నవి కావు. ఒకరితో ఒకరికి సహవాసము కలిగియుండుటమంటే అది పరిశుద్ధాత్మ యొక్క సవాహసం వలన కలిగిన ఫలితమే తప్ప మరొకటి కాదు.

**1కొరింథి 2:10,11; 1కొరింథి 3:16; 1కొరింథి 12:11 మరియు 2కొరింథి 3:6,17 చదువుడి. పరిశుద్ధాత్మను గూర్చి పౌలు కొరింథీయులకు ఏమి బోధించెను?**

పరిశుద్ధాత్మ యొక్క పనిని గూర్చి పౌలు అనేక విషయాలు చెప్పెను. మొదటి మరియు రెండవ కొరింథీ పత్రికలలో పరిశుద్ధాత్మను సూచిస్తూ 40 కన్నా ఎక్కువసార్లు పేర్కొనబడెను. పరిశుద్ధాత్మ క్రైస్తవ సంఘము యొక్క క్షేమాభివృద్ధి కొరకు పనిచేయును (1కొరింథి 14:12) ప్రజలను సువార్త సేవకులుగా సిద్ధము చేయును (1కొరింథి 2:4,5) మనకు దేవుని యొక్క లోతైన విషయాలను బయలుపరచును (1కొరింథి 2:10,11) మరియు వాటిని గూర్చి మనకు బోధించును. (1కొరింథి 2:13) మనలో సహవాసముండును (1కొరింథి 3:16; 1కొరింథి 6:19) మనలను నీతిమంతులుగా చేయుటకు క్రీస్తుతో పనిచేయును (1కొరింథి 6:11) సంఘానికి ఆత్మవరములను అనుగ్రహించును (1కొరింథి 12-14) రక్షణ నిమిత్తము మనలను ముద్రించును. (2కొరింథి 1:22) మానవ హృదయాలలో ధర్మశాస్త్రమును ముద్రించును (2కొరింథి 3:3) క్రీస్తునందు నూతన జీవమును అనుగ్రహించును. (2కొరింథి 3:6) పాపమునుండి విడుదల అనుగ్రహించును (2కొరింథి 3:17) నిజముగా పరిశు ద్ధాత్ముడు లేనియెడల జీవించలేము.

**పరిశుద్ధాత్మ యొక్క దైవత్వమును గూర్చి మన యెడల దేవుని కున్న ప్రేమను గూర్చి పరిపూర్ణముగా అర్థము చేసుకొనుట ఎందువలన అవసరము?**

గురువారం సెప్టెంబరు 24

## ముగ్గురు ఒకటియేయైన మన త్రియేక దేవుడు

2కొరింథి 13:14 చదివేటపుడు క్రీస్తు ఒక్కడే కృపకు మూలము. దేవుడు ఒక్కడే ప్రేమకు మూలము. పరిశుద్ధాత్మ ఒక్కడే సహవాసమునకు మూలం అని అనుకొనవచ్చును గాని ఆ ఆలోచన యదార్థమునకు చాలా దూరముగా ఉన్నది.

**1కొరింథి 1:3,4,9; 1కొరింథి 10:16; 2కొరింథి 1:2, 12; రోమా 8:35; రోమా 15:30; గలతి 2:20 మరియు ఎఫెసి 3:19 చదువుడి. త్రిత్వములోని సభ్యులతో ఉన్న సంబంధమును బట్టి ఈ వాక్యాలు కృప, ప్రేమ, సహవాసము గూర్చి ఏమి చెపుతున్నవి?**

మన రక్షణ కొరకు తండ్రి, కుమారుడు పరిశుద్ధాత్మ కలిసి పనిచేయును. దైవత్వములోని ముగ్గురు సభ్యుల యొద్ద నుండి రక్షణ వచ్చును. అయినప్పటికి రక్షణ యొక్క చరిత్రలో దైవత్వములోని ముగ్గురిలో ఒక్కొక్కరికి ప్రత్యేకమైన విధులున్నవి. పౌలుకు ఆ విషయము తెలుసు కాబట్టి తన పత్రికలో ఆ విషయమును నొక్కి బోధించెను. ఉదాహరణకు రక్షణ ప్రణాళికను గూర్చి చాలా తక్కువ మాటలలో గలతీ 4:4-6లో వివరించబడెను. అదే సమయములో దైవత్వములోని ముగ్గురి పాత్ర వేరువేరుగా విశదీకరించబడెను. తండ్రియైన దేవుడు యేసును పంపించెను. దీనిని బట్టి చూస్తే (గలతీ 4:4). కుమారుడు ఒక స్త్రీ గర్భమున జన్మించెను (గలతీ 4:4) అనే విషయము అనాదికాలములో చేయబడిన వాగ్దానము ప్రకారము కుమారుడు నరుడుగా అంతరించడములో నెరవేరింది (ఆది 3:15). ఏ తండ్రిని

గురించి సాతానుడు అబద్ధమాడెనో, ఆ తండ్రితో తెగిపోయిన బాంధవ్యమును తిరిగి నెలకొల్పుటకు కుమారుడు మనలను విమోచించెను (ఆది 3:5) పరిశుద్ధాత్మ మనలను దేవుని పిల్లలుగా గుర్తించి చట్ట సమ్మతము చేసెను (గలతీ 4:6).

పౌలు వ్రాసిన అనేక పత్రికలలో త్రిత్వమునుగూర్చి పేర్కొనెను. ఆ మూడింటికి సంబంధించిన క్రియ సంఘములో సువార్త పనిచేయుటకు సామర్థ్యమునిచ్చెను (1కొరింథి 12:4-6) మనకు ఆత్మ శక్తిని అనుగ్రహించెను. (ఎఫెసి 3:14-19) సంఘ సభ్యుల మధ్య గంభీరమైన ఐక్యత ప్రోత్సహించబడెను. దైవత్వములోని సభ్యుల మధ్య ఉన్న బాంధవ్యమును పోలిన ఐక్యతకు ప్రతిరూపముగా నెలకొల్పబడెను (ఎఫెసి 4:4-6) పౌలు అర్థము చేసుకున్న దాని ప్రకారము దైవత్వములోని ముగ్గురు ఒకటియే అనే రీతిలో ఉండుటే కాకుండా మన రక్షణ కొరకు దైవత్వములోను ముగ్గురు వ్యక్తులు కలిసి పనిచేశారు (ఎఫెసి 1:3,13,14). ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో మనము తండ్రి యొక్క సంపూర్ణత యందు పూర్ణులుగా (ఎఫెసి 3:19) కుమారుడు (ఎఫెసి 4:13) పరిశుద్ధాత్మ (ఎఫెసి 5:18) ద్వారా చేయబడితిమి.

కొరింథీయులతో జరిపిన సంప్రదింపులను ఒక ముగింపునకు తీసుకొని వచ్చుటకు (2కొరింథి 13:14) ఇంతకన్నా మంచి ముగింపును పౌలు తేలేక విశ్వము యొక్క ముగ్గురు ఉన్నతమైన గౌరవనీయులను, పరలోకపు త్రిత్వం, లేక ముగ్గురు మనతో ఇప్పుడు మరియు రాబోవు యుగములలోను తోడైయుండును గాక అనే వాగ్దానముతో ముగించెను.

**దైవత్వములో ప్రేమతో కూడిన బంధుత్వమున్నట్లు, క్రైస్తవ సంఘ సభ్యుల మధ్య అది ప్రతిబింబించే విధముగా సహవాసము ఏవిధముగా కలుగును?**

## శుక్రవారం సెప్టెంబరు 25

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష నుండి "నీ హృదయమును కలవరపడనియ్యకుము" పుటలు 662-680 చదువుడి.

"యేసుక్రీస్తు యొక్క కృప మాత్రమే ఒక రాతిగుండెను మాంసపు గుండెగా మార్చగలదు. దేవుని కొరకు జీవింపచేయగలదు. మనుష్యులకు ఆత్మను సమర్పించుటకు, హృదయమును పవిత్రపరచుటకు శక్తిలేదు. మహా గొప్ప వైద్యుడు తప్ప మరెవ్వరికి నీతి సంబంధమైన వ్యాధిని బాగుచేయుటకు శక్తిలేదు. పరలోకము అనుగ్రహించిన ఉన్నతమైన బహుమానము తండ్రి యొక్క ఏకైక కుమారుడు, ఆయన కృప మరియు సత్యముగలవాడు. ఆయన ఒక్కడు మాత్రమే తప్పిపోయిన వారిని విమోచించగలడు" -ఎలెన్ జివైట్, ది సైన్సు ఆఫ్ ది టైమ్సు, మే 2, 1892.

"దేవుడు ప్రేమైయున్నాడు" (1 యోహాను 4:16) ఆయన స్వభావము, ఆయన ధర్మశాస్త్రము ప్రేమైయున్నవి. ఆయన ఎల్లపుడు ఒకేరీతిగా ఉన్నవాడు, భవిష్యత్తులో కూడా ఒకే విధంగా ఉంటాడు. ఆయన మహా ఘనుడు, మహోన్నతుడు శాశ్వత కాలము జీవించువాడు. ఆయన మార్గము శాశ్వతములు, అవి మార్పు చెందనివి. యెషయా 57:15; హబక్కుకు 3:6; యాకోబు 1:17. సృష్టిలో కనిపించే ప్రతి విషయము సృష్టించగలిగే శక్తిని బయలుపర్చుచున్నవి. అది అనంతమైన ప్రేమను చూపించుచున్నది. దేవుని యొక్క రాజ్యపాలన సంపూర్ణమైన దీవెనలను ప్రతి వ్యక్తికి అనుగ్రహింపబడుతుంది. మంచి చెడులకు మధ్య జరుగుతున్న పోరాటము యొక్క చరిత్ర మొట్టమొదటగా అది పరలోకములో ఆరంభమైనప్పటి నుండి తిరుగుబాటును కూలద్రోసేవరకు పాపము పూర్తిగా రూపుమాపబడువరకు సంభవించే సంఘటనలలో కూడా మార్పు చెందని దేవుని యొక్క ప్రేమ దర్శింపబడుచున్నది. –ఎలెన్ జివైట్, పితరులు మరియు ప్రవక్తలు, పుట 33.

"దేవుడు ఒక వ్యక్తి అయినట్లు, పరిశుద్ధాత్మ కూడా ఒక వ్యక్తియైయున్నాడని మనము గుర్తించవలెను. పరిశుద్ధాత్మకు వ్యక్తిత్వము ఉన్నది. అది లేనియెడల మన ఆత్మలకు ఆయన సాక్ష్యముండలేదు. మనము దేవుని పిల్లలము అని పరిశుద్ధాత్మ సాక్ష్యమిచ్చుచున్నాడు. పరిశుద్ధాత్మ దైవికమైన వ్యక్తియై యుంటాడు. లేనియెడల దేవుని మనస్సులో ఉన్న రహస్యాలను తెలుసుకొనలేడు" –ఎలెన్ జి వైట్, నేను విశ్వాసము ద్వారా జీవించుచున్నాను. పుట 52.

పరలోకములో ఉన్న త్రిత్వములో ముగ్గురు సజీవులుగా ఉన్న వ్యక్తులు, ఈ ముగ్గురి యొక్క మహా శక్తిని బట్టి తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడు, ఎవరైతే క్రీస్తును బాప్తిస్మము ద్వారా స్వీకరిస్తారో అప్పుడు ఆ మిగిలిన రెండు శక్తులు యేసుతో సహకరిస్తారు. పరలోకములో ఉన్న విధేయులు క్రీస్తునందు నూతన జీవితమును జీవించెదరు–ఎలెన్ జివైట్, సువార్త పరిచర్య పుట 615.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. "అద్భుతమైన కృప" అనే క్రైస్తవ కీర్తన ఉన్నది. యేసు యొక్క కృపకున్న ఆ గొప్పదనమేమిటి?
2. తప్పిపోయిన కుమారుని వృత్తాంతములో దేవుని ప్రేమను సూచించే ఒక సుందరమైన ఉపమానముంది. అందులో ఉన్న తండ్రి ప్రేమించే తండ్రి అని ఎట్లా నిర్ణయించగలము?
3. ప్రాంతీయ క్రైస్తవ సంఘాలలో పరిశుద్ధాత్మ సహవాసము వాస్తవమైనదే అని ఏవిధముగా చూపించగలరు?

❋✶❋

# ప్రవచనసార వరము

## నాల్గవ త్రిమాసము -2026

### సంక్షిప్తముగా మొదటి రెండు సబ్బాతుబడి పాఠాలు

ఆదామవ్వలు పాపములో ప్రవేశించుట వలన వారు అనుదినము దేవునితో సంభాషించే యోగ్యతను కోల్పోయారు. అయితే దేవుడు మాత్రము పాపములో పతనమైపోయిన ఆ జంటను వారి నాశనమునకు విడిచి పెట్టలేదు. ముందుగా వారిని వెదకి కనుగొనెను. (ఆదికాం. 3:9) ఈ లోకమును పాపమునుండి రక్షించే రక్షకుని జన్మమును గూర్చి ప్రవచించెను (ఆది. 3:15) ఎక్కడైతే పతనము ఏర్పడినదో అక్కడే అనగా ఆ ఏదెనులోనే యేసును గూర్చి ప్రవచించి ఆయన పాపులను రక్షించునిమత్తము, ఒకే ఒక నిరీక్షణగా ఈ లోకములోనికి రాబోవుచున్నాడని ఆయనను సూచించెను. ఈ త్రిమాసము "ప్రవచన సార వరము"ను గూర్చి చదువుకొనబోవుచున్నాము. రచయిత ఎలెన్ జి వైట్.

### 1వ పాఠం : సృష్టి కర్త మాట్లాడుచున్నాడు

**కంఠత వచనము : దేవుడు గతంలో ప్రవక్తల ద్వారా ఎన్నోసార్లు, ఎన్నోవిధాలుగా మన పూర్వీకులతో మాట్లాడాడు. అన్నిటిపై తన కుమారుణ్ణి వారసునిగా నియమించాడు. ఆయన ద్వారా ఈ విశ్వాన్ని సృష్టించాడు. ఈ చివరి రోజుల్లో ఆయన ద్వారా మనతో మాట్లాడాడు. (హెబ్రీ 1:1,2)**

దేవునితో మనకుండవలసిన ముఖాముఖి బాంధవ్యమును పాపము నాశనము చేసెను. మనతో దేవుడు మాట్లాడే సౌకర్యమును తిరిగి నెలకొల్పుటకు ఆయన బహుజాగ్రత్తగా ప్రతినిధులను అనగా ప్రవక్తలను ఎన్నిక చేసి వారి ద్వారా ఆయన వర్తమానములను అన్నిసార్లు కాకపోయినను బైబిలు ద్వారా బయలుపరచెను.

| | |
|---|---|
| ఆదివారం | : ఏదెనులో మాట్లాడెను (ఆది 2:15–17) |
| సోమవారం | : దేవుని నుండి దాగుకొనెను (ఆది 3:1–8) |
| మంగళవారము | : మానవ జాతిని దేవుడు వెదకెను (ఆది 3:9) |
| బుధవారము | : ఏదెను నుండి గెంటి వేయబడిరి (ఆది 3:14–24) |
| గురువారం | : దేవుని ప్రతినిధులు (హెబ్రి 1:1,2; రోమా 1:19,20) |

### 2వ పాఠం : ఒక ప్రవక్త పిలువబడెను

**కంఠత వచనము : "అప్పుడు నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమనగా" (యెషయా 6:8)**

నేడు ప్రవచన స్వరమును తరచుగా తిరస్కరించుట లేక నిర్లక్ష్యము చేయబడుచుండెను. దేవుని ప్రవక్తల స్వరము వినమని మరియు ఇతరులకు ఆ నిరీక్షణ వర్తమానులను ప్రకటించుమని పిలువబడితిమి.

| | |
|---|---|
| ఆదివారం | : అబ్రహాము నిబంధనను గైకొనెను (గలతి 3:6–9) |
| సోమవారం | : ఏలియా యొక్క వర్తమానము (1రాజులు 18:19–39) |
| మంగళవారము | : యెషయా, సువార్త ప్రవక్త (యెషయా 6:1–8) |
| బుధవారము | : దానియేలు విశ్వాసియైన జ్ఞాని (దాని 15:13,14) |
| గురువారం | : బాప్తిస్మమిచ్చు యోహాను ఒక ప్రజలను సిద్ధము చేయుట (మార్కు 1:2–5) |

SEVENTH - DAY ADVENTIST CHURCH



SUBHAVAARTHA TELEVISION

**బైబిల్ అంటే... కేవలం ఒక మతానికి లేదా ఒక విశ్వాసానికి పరిమితమైన గ్రంథం కాదు.**

**ఈ క్రింది వర్తమానములు శుభవార్త ఛానల్ లో వీక్షించండి ! ఆశీర్వాదాలు పొందండి !!**

పాస్టర్ షడ్రక్ సామ్యేల్ గారిచే


**"లేఖనాలు పరిశోధించుడి"** కార్యక్రమము

ప్రతి సోమవారం : సా॥ గం॥ 7.30 ని॥ల నుండి గం॥ 8.30 ని॥ల వరకు

సెల్ : 09444448864

SUBHAVAARTHA TELEVISION

YouTube @PR.SHADRACHSAMUEL







**"దేవుని నిజమైన వెలుగు"**

కార్యక్రమము ప్రతి శనివారం

ఉ॥ 7 గం॥ల నుండి ఉ॥ 7.30 గం॥ల వరకు

పాస్టర్ జి. ఎలిషారావు గారు, సెల్ : 94917 08701




డా॥ శరత్ బాబు గారిచే **"కడవరి కాలం"** కార్యక్రమము

ప్రతి సోమవారం : సా॥ 6 గం॥ల నుండి 6.30 ని॥ల వరకు

ప్రతి శుక్రవారం : (తెల్లవారుఝామున) ఉ॥ 2.30 ని॥ల నుండి 3 గం॥ల వరకు

సెల్ : 080 - 55259395

YouTube @Dr Sarath Babu

SUBHAVAARTHA TELEVISION

**పై వర్తమానములు శుభవార్త టెలివిజన్ ఛానల్ లో వీక్షించండి ! ఆశీర్వాదాలు పొందండి !!**




***GOD'S TRUE LIGHT***

(English With Hindi Translation)

**SUBHSANDESH TELEVISION**

*Every Thursday Morning 6:30 - 7:00*

**Pr. G. ELISHARAO, Cell : 94917 08701**

**THE ADVENT CRY**

**Media Ministry - YouTube Channel**

**Guntur Section Of SDA**



పైన పేర్కొనిన ఛానల్ నందు కడవరి సంఘ వర్తమానములు మరియు

ఎడ్వెంటిస్ట్ సంఘ సిద్ధాంతముల ప్రసార కార్యక్రమము ఏర్పాటు చేయబడినది

మరిన్ని వివరములకు మరియు ప్రార్థన విన్నపములు

**ఎస్. సంజయ్ కుమార్**

SUBSCRIBED

సెల్ : 8179528336, 9618370378

